# కందిలి

www.kandilinews.com

న్యూస్.. దారిచూపే దీప శిఖ

ఆదివారం | 24.05.2026 సంపుటి: 01 | సంచిక: 256 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800





మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి



# కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం..
# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం!

- దేశంలో ప్రస్తుతం 543 పార్లమెంట్ స్థానాలున్నాయి
- పునర్విభజన జరిగితే ఈ స్థానాల సంఖ్య 850కు చేరుతుంది
- 500 పైగా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి
- రాహుల్ గాంధీ చేస్తున్న "సంవిధాన్ బచావో" నినాదం కీలకమైనది
- కర్ణుడికి కవచ కుండలాలు ఎలాంటివో భారత దేశానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అలాంటిది
- బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంక్ సేవలను అందుబాటులోకి తెచ్చారు ఇందిరా గాంధీ
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి బీజం వేసింది 18 ఏళ్లకే ఓటు హక్కు వచ్చేలా చేసింది రాజీవ్ గాంధీ
- ఉపాధి హామీ పథకం తెచ్చి దేశంలోని పేద ప్రజలకు ఉపాధి కల్పించింది సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఈ 12 ఏళ్ల మోదీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని "కాక్రోచ్ జనతా పార్టీ" దేశ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా వివరించాలి
- విలేకరుల సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

3 లో

## పదిహేను రోజులు గడువిస్తున్నాం..
# పటాన్ చెరు ఆసుపత్రిని ప్రారంభించకపోతే డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం!

- భవన నిర్మాణం పూర్తయి ఏడాది గడిచింది.. వైద్యశాఖకు అప్పగించి నాలుగు నెలలు దాటింది
- నిధులు ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు?
- అధికారులు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారా?
- తీవ్రస్థాయిలో మండిపడ్డ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

4 లో





# అధికారం అనుభవించడానికేనా మంత్రి పదవి?

- వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది
- కేంద్రాల్లోని సమస్యలను పట్టించుకోని మంత్రి దామోదర్ రాజనర్సింహ
- ప్రభుత్వం మొద్దునిద్ర వీడేంతవరకు యంత్రాంగంపై ఒత్తిడి తెస్తాం
- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

2 లో

కందిలి
న్యూస్.. దారిచూపే దీప శిఖ
www.kandilinews.com





# అధికారం అనుభవించడానికేనా మంత్రి పదవి?

- **వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది**
- **కేంద్రాల్లోని సమస్యలను పట్టించుకోని మంత్రి దామోదర్ రాజనర్సింహ**
- **ప్రభుత్వం మొద్దునిద్ర వీడేంతవరకు యంత్రాంగంపై ఒత్తిడి తెస్తాం**
- **కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

**కందిలి, అందోలు**

"ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సంగారెడ్డి జిల్లాలోని కేంద్రాల్లో తీవ్రస్థాయిలో సమస్యలు ఉన్నా మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిష్కారం కోసం దృష్టిపెట్టడం లేదు. మంత్రి పదవి అధికారం అనుభవించడానికే అన్నట్లుగా పరిస్థితి తయారైంది. ఇప్పటికైనా రైతుల ఇబ్బందులు తీర్చేలా యంత్రాంగం చొరవ చూపాలి" అని అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అర్జునయ్య, ఎంపీటీసీ సదానందం తదితరులతో కలిసి శనివారం ఆయన వట్ పల్లి, అందోలు మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.

**కొనుగోలు కేంద్రాల్లో.. రైతుల పడిగాపులు!**

"లక్షల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రోడ్లపై ఉంచి రైతులు ఎండలో మాడిపోతున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో అధికార యంత్రంగా విఫలమైంది. సంగారెడ్డి జిల్లాలో పండించిన పంటలో ఇప్పటివరకు సగం ధాన్యాన్నికూడా కొనుగోలు చేయలేకపోయారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు, కూలీల కొరత, రవాణా సమస్య తీవ్రస్థాయిలో ఉన్నాయి. వీటిని పరిష్కరించడంలో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ పూర్తిగా విఫలమయ్యారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొనుగోళ్లు మొదలవకముందే ఏర్పాట్లు చకచకా జరిగేవి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు ధాన్యం రోడ్ల మీదికి తెస్తే తప్ప స్పందించడం లేద"ని మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ విమర్శించారు.

**వర్షా లు వస్తే.. రైతులు ఆగమాగం!**

"ఇదే స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కొనుగోళ్లు పూర్తికావడానికి రెండు నెలలు పడుతుంది. మరో పది రోజుల్లో వర్షాకాలం రాబోతోంది. రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయే ప్రమాదముంది. ఇప్పటికైనా జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందించాలి. అధికారులతో పరిస్థితిని సమీక్షించాలి. త్వరగా కొనుగోళ్లు పూర్తి చేసే విషయమై దృష్టిసారించాలి. క్షేత్రస్థాయిలోనూ బీఆర్ఎస్ పార్టీ తరఫున యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చేలా పనిచేస్తామ"ని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ స్పష్టం చేశారు.





# రైతు బంధు వేయరు.. యూరియా ఇవ్వరు.. వడ్లు కొనరు!

- **కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో అన్నివిధాలుగా రైతన్నలకు నష్టం**
- **అన్నదాతలకు టార్పాలిన్లు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం**
- **తన చేతగానితనాన్ని ఒప్పుకొని మంత్రి దామోదర రాజనర్సింహ రాజీనామా చేయాలి...**
- **బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టీఎస్‌టీపీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మఠం బిక్షపతి**
- **వడ్ల కొనుగోళ్లలో అంశమై ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా చౌటకూరులో రైతుల మహా పాదయాత్ర**

**కందిలి, చౌటకూరు**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని, వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఘోరంగా విఫలమైందని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మఠం బిక్షపతి విమర్శించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లాలోని సుల్తాన్‌పూర్ గ్రామం నుంచి చౌటకూరు మండల తహశీల్దార్ కార్యాలయం వరకు రైతులు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మఠం భిక్షపతి పాల్గొన్నారు. రైతులకు తన పూర్తి మద్దతును ప్రకటించి పాదయాత్రలో కలిసి నడిచారు. అనంతరం నిర్వహించిన ధర్నాలో మఠం బిక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అన్నదాతల కష్టాలు వర్ణనాతీతంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**వారాల తరబడి..**
**కల్లాల్లోనే నిరీక్షణ!**

"రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు లేక కల్లాల వద్దే నెలల తరబడి పేరుకుపోతోంది. అయినా పట్టించుకునే వారే కరవయ్యారు. వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నా, కనీసం ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందించలేని దుస్థితిలో స్థానిక యంత్రాంగం ఉండటం సిగ్గుచేటు. ఈ వ్యవహారంపై స్థానిక అధికారులను నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారుకు పాలన చేతకావడం లేదు. రైతుల కష్టాలు అసలు పట్టడం లేద"ని మఠం భిక్షపతి ఆరోపించారు.

**మంత్రి దామోదర్**
**రాజనర్సింహ..**
**రాజీనామా చేయాలి!**

"రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సొంత నియోజకవర్గంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక యంత్రాంగం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైంది. నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా యంత్రాంగం వేగం పెంచాలి. తరుగు లేకుండా కొనుగోళ్లు చేయాలి. అధికారులు స్పందించి వడ్ల కొనుగోళ్లను యుద్ధప్రాతిపదికన చేపట్టకపోతే రాబోయే రోజుల్లో రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రైతాంగం సిద్ధంగా ఉంటుంద"ని ఆయన హెచ్చరించారు.



## రాహుల్ గాంధీ కుటుంబం..
## ఏ రోజూ అధికారం కోసం పనిచేయరు!

“బీజేపీ అధికారంలోకి రాకముందు రూ.54 లక్షల కోట్లు అప్పు. ఇప్పుడు అది రూ.147 లక్షల కోట్లకు పెరిగింది. దేశ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి. రాహుల్ గాంధీ కుటుంబం ఏ రోజూ ఓట్ల కోసమో, అధికారం కోసమో పని చేయరు. దేశ ప్రజలు బాగుండాలని ఆలోచన రాహుల్ గాంధీది. గాంధీ కుటుంబం ఆస్తులే కాదు, ప్రాణ త్యాగాలు కూడా చేసింది. ఉపాధి హామీ లాంటి పథకాలు పేద కుటుంబాలకు మేలు చేశాయి. మోదీ ఏం చేశారు? యుద్ధం చేశామంటారు. యుద్ధం వల్ల ఎవరికి లాభం”అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం!

- దేశంలో ప్రస్తుతం 543 పార్లమెంట్ స్థానాలున్నాయి
- పునర్విభజన జరిగితే ఈ స్థానాల సంఖ్య 850కు చేరుతుంది
- 500 పైగా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి
- రాహుల్ గాంధీ చేస్తున్న "సంవిధాన్ బచావో" నినాదం కీలకమైనది
- కర్ణుడికి కవచ కుండలాలు ఎలాంటివో భారత దేశానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అలాంటిది
- బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంక్ సేవలను అందుబాటులోకి తెచ్చారు ఇందిరా గాంధీ
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి బీజం వేసింది 18 ఏళ్లకే ఓటు హక్కు వచ్చేలా చేసింది రాజీవ్ గాంధీ
- ఉపాధి హామీ పథకం తెచ్చి దేశంలోని పేద ప్రజలకు ఉపాధి కల్పించింది సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం
- ఈ 12 ఏళ్ల మోదీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని "కాక్రోచ్ జనతా పార్టీ" దేశ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా వివరించాలి
- విలేకరుల సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**కందిలి, సంగారెడ్డి**

‘‘రాహుల్ గాంధీ మాట్లాడిన సంవిధాన్ బచావ్ కీలకమైన అంశం. ప్రజలు జాగ్రత్తగా ఉండండి అని ఆయన చెప్తున్నారు. దేశ ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన రాహుల్ గాంధీది. రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం లాంటిది. మహాభారతంలో కర్ణుడికి కవచ కుండలాల లాగా రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. కవచ కుండలాలు ఉన్నంత కాలం ప్రమాదం లేదు కర్ణుడికి. కవచ కుండలాలు దానం ఇచ్చాకే చావు ప్రయాణం మొదలైంది. ప్రజలకు కూడా రాజ్యాంగం ఆ విధంగానే రక్ష. రాహుల్ గాంధీ కూడా రాజ్యాంగం గురించి అదే చెప్తున్నార’’ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**కాంగ్రెస్ పాలనలో..**
**ప్రజలకు అన్నీ అందాయి!**

‘‘ఎన్నికల కమిషన్ ద్వారా తొలిసారి ప్రధాని అయ్యారు నెహ్రూ. ప్రజలకు అవసరమైన






వ్యవస్థలు సిద్ధం చేశారు. ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేశారు. ప్రతీ పేదకు భూమి, ఇల్లు ఇచ్చారు. రాజీవ్ గాంధీ వచ్చి ఐటీకి బీజం వేశారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు వచ్చేలా చొరవ చూపారు. గాంధీ కుటుంబం పాలనలో సుపరిపాలన అందింది. 2014 లో మోదీ ప్రధాని అయ్యాక, 2019లో ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకుని గెలిచారు. ఓటు చోరీకి గురైంది అని రాహుల్ గాంధీ ప్రజల్ని అప్రమత్తం చేసే పనిలో ఉన్నారు. తమకు నచ్చిన వారికి స్వేచ్ఛగా ఓటు వేసినప్పుడే ప్రజలకు మేలు. బీజేపీ ఓట్లు దొంగతనం చేసి అధికారంలోకి వస్తోంది. బీజేపీ మోసాన్ని ప్రజలు గుర్తించాలి. బీజేపీ ఇప్పుడు మతం పేరుతో కొంత, దొంగ ఓట్లతో కొంత గెలుస్తోంది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కొల్లగొడుతోంద’’ని జగ్గారెడ్డి అన్నారు.

**12 ఏళ్లలో దేశానికి ఏం చేశారో చెప్పాలి!**

‘‘2014 నుంచి అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశ ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. ఒకటి ఓటు చోరీ, మరోటి రాజ్యాంగం ఎలా ఎత్తివేయాలి అనే ఆలోచన వాళ్లది. బీజేపీ వాళ్లు మాట్లాడితే.. హిందువులు అంటారు. నేను సీతారామ కళ్యాణం బ్రహ్మాండంగా చేస్తాను. తెలంగాణ బీజేపీ నేతలు ఒక్కరైనా చేస్తారా? నేను కళ్యాణం చేసినా, రాముడి పేరుతో ఓట్లే అడగను. ప్రజలు బీజేపీ మత్తులో పడ్డారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు. కానీ ఒక్క పోరడు కూడా ఈ విషయం అడగడు. చివరకు శివాజీకి కూడా మతం రంగు పులిమార’’ని జగ్గారెడ్డి వివరించారు.

**మోదీకి అహంకారం పెరిగింది!**

‘‘ఓట్లను ఖరాబ్ చేసుకోకండి. దేవుడు కూడా ఓటును సద్వినియోగం చేసుకోండి అనే చెప్తారు. జాగ్రత్త పడండి అంటున్నారు రాహుల్ గాంధీ. 300 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి. దేశాన్ని, రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ కాపాడతారు. కాక్రోచ్ ఉద్దేశం ఏందో తెలియదు. కానీ మోదీ పాలన, నెహ్రూ నుంచి ఇప్పటి వరకు ఉన్న పాలనను పోల్చండి. బీజేపీ డూప్లికేట్ అని తేలిపోయింది. మోదీకి అహంకారం పెరిగింది. పాలన మీద పట్టులేదు. ప్రజలు ఏం చెప్పినా నమ్ముతారు అని భావిస్తున్నారు. అహంకారపూరిత నాయకులకు కాలమే సమాధానం చెబుతుంద’’ని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

కందిలి
న్యూస్.. దారిచూపే దీప శిఖ
www.kandilinews.com



## పదిహేను రోజులు గడువిస్తున్నాం..

# పటాన్ చెరు ఆసుపత్రిని ప్రారంభించకపోతే డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం!

- భవన నిర్మాణం పూర్తయి ఏడాది గడిచింది
- వైద్యశాఖకు అప్పగించి నాలుగు నెలలు దాటింది
- నిధులు ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు?
- అధికారులు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారా?
- తీవ్రస్థాయిలో మండిపడ్డ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

**కందిలి, పటాన్ చెరు**

పదిహేను రోజుల్లో పటాన్ చెరు ఆసుపత్రిని ప్రారంభించకపోతే డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి హెచ్చరించారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శనిలా పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి మారిందన్నారు. భవన నిర్మాణం పూర్తయి ఏడాది గడిచినా, వైద్య శాఖకు అప్పగించి 4 నెలలైనా ఆసుపత్రిని ఎందుకు ప్రారంభించడం లేదని ఆయన ప్రశ్నించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో నిర్మించిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆసుపత్రి లోపలి విభాగాలను, వసతులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.



**ఏళ్లు గడుస్తున్నా...అదే నిర్లక్ష్యం!**

'' తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జులై 16,2022న జీవో నెంబర్ 82 ద్వారా ఈ ఆసుపత్రికి రూ. 184 కోట్లు మంజూరు చేశారు. జీవో వచ్చి దాదాపు 4 ఏండ్లు కావస్తోంది. మొత్తం రూ. 184 కోట్లలో... ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 45 కోట్లు, ఆస్పత్రి పరికరాల కోసం రూ. 25 కోట్లు (మొత్తం రూ. 70 కోట్లు) మంజూరు చేశారు. మిగిలిన రూ. 114 కోట్లను వచ్చే 10 ఏండ్ల పాటు ఆసుపత్రి నిర్వహణ ఖర్చుల కోసం కేటాయించారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TGMSIDC) ఇప్పటివరకు పూర్తిస్థాయిలో వైద్య పరికరాలను సరఫరా చేయకపోవడం దారుణ''మని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అసహనం వ్యక్తం చేశారు.

**ఆస్పత్రి నిర్మించినా..**
**లక్ష్యం నెరవేరడం లేదు!**

''సంగారెడ్డి జిల్లాలో 4,732 పరిశ్రమలు ఉన్నాయి. అందులో 'మినీ ఇండియా'గా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలోనే 95% పరిశ్రమలున్నాయి. ఇక్కడి కాలుష్యం వల్ల వచ్చే వ్యాధులను నయం చేయడం కోసమే ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రత్యేకంగా మంజూరు చేశారు. కానీ నేడు ఇక్కడి పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారింది. అత్యవసర వైద్యం కోసం ప్రజలు ఇప్పటికీ కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తోంది.ఈ జిల్లాలోనే ఆరోగ్య శాఖ మంత్రి ఉంటారు. కానీ పటాన్ చెరులో గవర్నమెంట్ హాస్పిటల్ ఓపెన్ కాదు. ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉందా?'' అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రశ్నించారు.

**ప్రైవేట్ దవాఖానాల యాజమాన్యాలతో...**
**అధికారులు కుమ్మక్కయ్యారా?**

''ఏ ప్రభుత్వమైనా పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలి. కానీ ఇక్కడ అధికారుల నిర్లక్ష్యానికి పేదలు ప్రాణాలు కోల్పోతున్నారు. అన్ని సౌకర్యాలు పూర్తయినా అధికారులు ఎందుకు ప్రారంభించడం లేదు? వీరు ప్రైవేట్ దవాఖానాలతో కుమ్మక్కై ఈ హాస్పిటల్‌ను ఓపెన్ చేయడం లేదా? అనే అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. అధికారులకు, పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆసుపత్రికి 58 మంది డాక్టర్లు అవసరం ఉండగా, కేవలం 48 పోస్టులు మాత్రమే సాంక్షన్ చేశారు. ఇంకా 13 మంది డాక్టర్ల అవసరం ఉంది. ఇతర స్టాఫ్ 179 మంది అవసరం ఉండగా.. కేవలం 58 మందిని మాత్రమే సాంక్షన్ చేశారు. ఇంకా మిగిలిన 122 మంది సిబ్బందిని ఎప్పటిలోగా అపాయింట్ చేసుకుంటార''ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అడిగారు.

**రాజకీయం కోసం..**
**నేను ఇక్కడికి రాలేదు!**

''నేను ఇక్కడికి రాజకీయం చేయడానికో, పేరు కోసమో రాలేదు. పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి నా మనసు చలించి ఇక్కడికి వచ్చాను. రాబోయే 15 రోజుల్లోగా ఈ 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఓపెన్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. లేనిపక్షంలో స్థానికులతో కలిసి డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తా''మని అంజిరెడ్డి హెచ్చరించారు.

**నార్మల్ టెస్టులు కూడా...**
**బయటకు రెఫర్ చేస్తారా?**

ఆసుపత్రి కి వచ్చే రోగులకు సంబంధించిన నార్మల్ టెస్టులు కూడా బయట ప్రైవేట్ స్కానింగ్ సెంటర్స్ రెఫర్ చేస్తున్నారని ఈ సందర్భంగా కొందరు మహిళలు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే ఆయన జిల్లా వైద్యాధికారితో ఫోన్లో మాట్లాడారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వరకు హాస్పిటల్ ను విజిట్ చేసి నివేదిక ఇస్తామని జిల్లా వైద్యాధికారి వివరించారు.



# ప్రజల కోసం.. రూ.4కోట్ల విలువైన భూమి దానం!

- ఊరి ప్రజలకు మెరుగైన చికిత్సలు అందాలన్నదే లక్ష్యం
- 30 గుంటల భూమిని పీహెచ్‌సీ కోసం దానం చేసిన అమరేందర్ రెడ్డి
- ఆత్మకూరు గ్రామానికి చెందిన స్థానికుడి ఉదారత

**కందిలి, సదాశివపేట**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (Primary Health Care Center) నిర్మాణం కోసం స్థానికుడు, మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి తన 30 గుంటల విలువైన భూమిని విరాళంగా అందజేశారు. ప్రస్తుతం ఈ భూమి విలువ సుమారు రూ.4 కోట్ల వరకు ఉంటుందని స్థానికులు వివరించారు. గ్రామ పెద్దలు దాదాపు 60 సంవత్సరాల క్రితం గ్రామ ప్రజల ఆరోగ్య సేవల కోసం భూమి అందిస్తామని ఇచ్చిన మాటను అమరేందర్ రెడ్డి నిలబెట్టుకున్నారు. తన తాత ముత్తాతలు చేసిన ఆ వాగ్దానాన్ని నెరవేర్చడం తన బాధ్యతగా భావించి ఈ గొప్ప నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

**మాట ఇస్తే..**

**నిలబెట్టి చూపించారు!**

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ "అమరేందర్ రెడ్డి కుటుంబ పరంపరగా వచ్చిన మాటను నిలబెట్టుకొని గ్రామ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయం" అని అభినందించారు. భూదాత అమరేందర్ రెడ్డి మాట్లాడుత "మా పెద్దలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం నాకు గర్వకారణం. ఆత్మకూర్ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

**వైద్య సేవలు అందే అవకాశం!**

ఈ విరాళంతో గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి చెందడంతో పాటు, పరిసర ప్రాంత ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరుకు చెందిన కల్పగూరి ప్రభు, కర్ణమ్ సత్యం పతులు, ఇందూరి సత్యం, కొండాపురం రమేష్,పల్లె జగదీశ్వర్,గందె వీరన్న, ఇందూరి రమేష్, గుండ్ల శివ కుమార్, కోర్మని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నా పేరును బద్నాం చేస్తే.. న్యాయపరంగా ముందుకెళతాను!

- క్రషర్ యాజమానిని డబ్బులు డిమాండ్ చేసింది మీరు
- ఇందులో నా పేరును దుర్వినియోగం చేస్తే ఊరుకోను
- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మైలారం బీమా హెచ్చరిక

**కందిలి, పటాన్ చెరు**

క్రషర్ యజమానిని డబ్బులు డిమాండ్ చేసింది మీరు. డబ్బులు ఇవ్వక పోతే క్రషర్ మూసేస్తామని బెదిరించి మీరు తప్పు చేశారు. మధ్యలొ మమ్మల్ని గొడవలోకి లాగడం మంచి పద్దతి కాదు. మరొక్కసారి ఇలాగే మమ్మల్ని బద్నాం చేస్తే ఖబర్దార్ . మీరు చేసే లుచ్చా పనులను పబ్లిక్లో పెడతాం. ఇప్పటికే మిమ్మల్ని ప్రజలు చీదరించుకుంటున్నారని తెలుసుకోవాల''లని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మైలారం బీమా కొందరిని హెచ్చరించారు. తన పేరును బద్నాం చేస్తున్న విషయమై ఆయన శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

**నన్ను బద్నాం చేస్తే సహించను!**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజీపల్లి ప్రాంతంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.తన పేరును అడ్డమైన దొంగ పనులకు వాడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ మైలారం బీమా తీవ్రస్థాయిలో ప్రత్యర్థులపై విరుచుకుపడ్డారు. "వ్యక్తిగత స్వార్థాల కోసం మా పేరును ఉపయోగించడం మానుకోవాలి. ప్రజలను తప్పుదారి పట్టించే కుట్రలు ఇక సాగవు" అంటూ ఘాటుగా స్పందించారు. కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ లాభాలు పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

**న్యాయపరంగా ముందుకెళ్తాం!**

"మరోసారి మా పేరును అక్రమాలు, దొంగ వ్యవహారాలకు లింక్ చేస్తే కఠిన చర్యలు తప్పవు. అవసరమైతే లీగల్‌గా ముందుకు వెళ్లడానికి కూడా వెనుకాడము" అని మైలారం బీమా స్పష్టం చేశారు. ఇప్పటికే నిజాలు బయటపడుతున్నాయని, అసత్య ప్రచారాలతో ఎవ్వరూ ఎక్కువకాలం నిలబడలేరని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

